https://vijayamdaily.com
విజయం
• అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
సోమవారం / మార్చి 13 / 2023
https://vijayamdaily.com

కొత్తగూడెం నియోజకవర్గంపై సీపీఐ పార్టీ కన్నేసింది.. ఈ సారి రాబోయే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేయాలని గట్టినిర్ణయంతో ఉంది. పొత్తులు ఉన్నా లేకపోయిన కొత్తగూడెం నుంచి పోటీ చేయాలని సీపీఐ పార్టీ భావిస్తోంది. ఎట్టిపరిస్థితుల్లో వదిలేసుకునేదే లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేస్తుండగా, ఆ దిశగా అడుగులు ముందుకేస్తున్నారు.. కూనంనేని బరిలో నిలుస్తారా..? పార్టీ నుంచి మరోకరు అభ్యర్థి గా పోటీ చేస్తారా..? అనే విషయాన్ని పక్కన బెడితే కొత్తగూడెంలో సీపీఐ పార్టీ పోటీ తథ్యం అన్నట్లుగా వినిపిస్తోంది.. అదే జరిగితే బీఆర్ఎస్ పార్టీ పరిస్థితేంటనేది..? ప్రశ్నార్థికంగా మారింది.. కొత్తగూడెం నియోజవకర్గంలో తాజా పరిస్థితులపై 'విజయం' ప్రతినిధి ప్రత్యేక కథనం...





# గూడెం'పై' కూనంనేని కన్ను..!

- ఎట్టి పరిస్థితుల్లో పోటీ చేసేందుకు కసరత్తు
- కూనంనేని లేదంటే సీపీఐ అభ్యర్థి బరిలో
- పొత్తులున్న కొత్తగూడెంను వదులుకోమంటున్న సీపీఐ
- స్పష్టం చేస్తున్న కూనంనేని
- రసవత్తరంగా మారుతున్న గూడెం రాజకీయాలు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కొత్తగూడెం నియోజకవర్గంపై సీపీఐ పార్టీ కన్నేసింది.. కచ్చితంగా పోటీ చేసేందుకు ఆ పార్టీ నాయకత్వం దృఢసంకల్పంతో ఉంది. పొత్తులు ఉన్నా లేకపోయినప్పటికి కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తోంది.. అవసరమైతే కూనంనేని సాంబశివరావును, లేదంటే పార్టీ నుంచి మరోక సీనియర్ నాయకుడ్ని బరిలో నిలిపేందుకు ఇప్పటి నుంచే కసరత్తు చేస్తోంది. 2లో..

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన పొంగులేటి



(ఖమ్మం-విజయం న్యూస్)

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు, ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ లోని మణికంఠ నగర్ కాలనీ, గొల్లగూడెం, రెడ్డిపల్లి, కాచిరాజుగూడెం, చిన్నతండా, ఖమ్మం నగరంలోని జి.యం.ఆర్ ఫంక్షన్ హాల్, జీ.ఆర్.ఆర్ శ్రీనివాసం, తల్లాడ మండలంలోని వెంకటగిరి, దమ్మపేట మండలంలోని అంకపాలెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు శుభ కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించి దీవెనలు అందజేశారు. పలు దేవాలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.

## కరాటే చాంపియన్షిప్ 2023ను ప్రారంభించిన పల్లా కిరణ్

(ఖమ్మం-విజయం న్యూస్)

గాంధీచౌక్ చాంబర్ ఆఫ్ కామర్స్ లో బ్లాక్ బెల్ట్ 5 డాన్ కరాటే మాస్టర్ కందాల సందేశ్ ఆధ్వర్యంలో స్వర్గీయ పల్లా జాన్ రాములు జ్ఞాపకార్థకంగా నిర్వహించిన నేషనల్ షోటోకాన్ కరాటే చాంపియన్షిప్ - 2023 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్లా కిరణ్ కుమార్ పాల్గొని జ్యోతి వెలిగించి రుబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు.


3లో..

- నోటిఫికేషన్ అనేకం ఉద్యోగాలు మాత్రం శూన్యం
- మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రం 5.వేల కోట్లు అప్పుల పాలు
- 2018 ఎన్నికల్లో ప్రకటించిన నిరుద్యోగ భృతి ఈరోజుకి అమలు చేయలేకపోయింది
- 36వేల మంది రైతు సబ్సిడీలను కేవలం 5.వేలమందికే చేసి 31 వేల మంది రైతులు వదిలేసింది
- అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు
- తెలంగాణ ఆడబిడ్డల ఉసురు ఈ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తప్పకుండా తగులుతుంది


2లో..

# నిరుద్యోగుల ఆశలు ఆశయాలు నెరవేర్చలేదు

# గూడెం' పై కూనంనేని కన్ను




**మొదటి పేజీ తరువాయి..**

**కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ చేస్తామనే విషయంపై కూనంనేని సాంబశివరావు స్పష్టం చేస్తున్నారు. కచ్చితంగా పోటీ చేసేది అంటూ సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే**

తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని జిల్లా కంటే ప్రధాన ఏజెన్సీ జిల్లా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో.. జిల్లా వ్యాప్తంగా 5 నియోజకవర్గాలు ఉంటే అందులో నాలుగు ఎస్టీ రిజర్వేషన్ కాగా, ఒక్కటి మాత్రమే జనరల్ నియోజకవర్గం. ఆ ఒక్క నియోజకవర్గమైన కొత్తగూడెం జిల్లాలో ఇప్పుడు రాజకీయం రసవత్తరంగా మారింది.. విచిత్ర రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ఈ నియోజకవర్గంలో మొదటి నుంచి విచిత్రమైన ఫలితాలనే ఇస్తూ వచ్చింది.. 1978 నుంచి ఎన్నికలను పరిశీలిస్తే జనతా పార్టీ విజయం సాధించగా, ఆ తరువాత స్వతంత్ర అభ్యర్థికి అవకాశం కల్పించింది. తిరిగి టీడీపీ అభ్యర్థికి అవకాశం ఇచ్చిన ఆ నియోజకవర్గం ఆ తరువాత కాంగ్రెస్ కు, తిరిగి టీడీపీకి, మళ్లీ కాంగ్రెస్ కు అవకాశం కల్పించింది. 1978 నుంచి ఇప్పటి వరకు 10 సార్లు జనరల్ ఎన్నికలు జరిగితే అందులో రెండు సార్లు టీడీపీ, నాలుగు సార్లు కాంగ్రెస్, జనతా, సీపీఐ, టీఆర్ఎస్ పార్టీలు ఒక్కొక్క సారి విజయం సాధించాయి. స్వతంత్ర అభ్యర్థిగా కోనేరు నాగేశ్వరరావు విజయం సాధించారు. 1999, 2004 లో వరసగా రెండు సార్లు కాంగ్రెస్ విజయం సాధించగా, ఆ తరువాత ఏ పార్టీ కూడా రెండవ సారి విజయం సాధించలేదు. గత మూడు సార్లు ఎన్నికలను పరిశీలిస్తే 2009లో సీపీఐ, 2014లో టీఆర్ఎస్, 2018లో కాంగ్రెస్ విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీలో విజయం సాధించిన వనమా వెంకటేశ్వరరావు ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లో వరసగా ఒక్క పార్టీకి పట్టకట్టిన చరిత్ర వనమా వెంకటేశ్వరరావుకు దక్కింది. అయితే కొత్తగూడెం నియోజకవర్గం ఏ పార్టీకి కంచు కోట అని చెప్పలేము.. కొంత హెడ్జ్ కాంగ్రెస్ పార్టీకే ఉంటుంది. టీఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గౌరవం తీసుకొచ్చింది మాత్రం జలగం వెంకట్రావ్ మాత్రమే. రాష్ట్ర వ్యాప్తంగా ఒక విధమైన ఫలితం వస్తే, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరో రకమైన ఫలితం వచ్చింది. టీఆర్ఎస్ పార్టీ గెలిచిన, గెలిపించిన సీటు కొత్తగూడెం. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మళ్లీ టీఆర్ఎస్ ఓడిపోయింది. అంటే కొత్తగూడెం నియోజకవర్గంలో ఏ నాయకుడికి, ఏ పార్టీకి వరసగా రెండు సార్లు కట్టబెట్టిన దాఖలాలు లేవు.

**- కొత్తగూడెంపై కన్నేసిన కూనంనేని**

సీపీఐ పార్టీ బలంగా ఉన్న ఏకైక నియోజకవర్గం కొత్తగూడెం. ఇక్కడ 2009 ఎన్నికల్లో విజయం సాధించిందే తప్ప మరేప్పుడు ఇక్కడ విజయం సాధించని సీపీఐ పార్టీ కార్మికుల శక్తితో అక్కడ కొంత ప్రభావం చూపించగలిగింది. సీపీఐ పార్టీ ఏ పార్టీకి మద్దతు ఇస్తే ఆ పార్టీ విజయం సాధించడం ఖాయం. ఆ తరహాలోనే 2018 ఎన్నికల్లో కాం గ్రెస్ విజయం సాధించింది. అయితే మరోసారి సీపీఐ పార్టీ కొత్తగూడెం పై కన్నేసింది. రాబోయే 2023 సాధారణ ఎన్నికల్లో సీపీఐ పార్టీ పోటీ చేయాలని నిర్ణయించింది. ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ కూనంనేని సాంబశివరావు రాష్ట్ర పార్టీకి కార్యదర్శిగా ఉండటంతో కచ్చితంగా ఆ నియో జకవర్గంలో సీపీఐ పోటీ చేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని కుండబద్దలు చేశారు కూనంనేని సాంబశివరావు. రెండు రోజుల క్రితం ఓ చానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విలేకరి అడిగిన ప్రశ్నకు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కచ్చితంగా కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐ పార్టీ పోటీ చేస్తుంది అని స్పష్టంగా నొక్కి మరి చెప్పారు. బీఆర్ఎస్ తో పొత్తులుంటాయని చెప్పారు కదా..? ఆ పార్టీ మీకు అవకాశం ఇచ్చిందా..? అని విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన కూనంనేని పొత్తులున్న, లేకపోయిన 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి సీపీఐ పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. మీరు పోటీలో ఉంటున్నారా అంటే..? అది కేంద్రపార్టీ చూసుకుంటుంది, కానీ మా పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని చెప్పడం ప్రస్తుత రాజకీయాల్లో సంచలనంగా మారింది.. ఒక వైపు బీఆర్ఎస్ తో పొత్తుపెట్టుకుంటున్న సీపీఐ పార్టీ కొత్తగూడెంలో కచ్చితంగా పోటీ చేస్తామని ప్రకటించడంతో రాజకీయ మలుపులకు దారి తీసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి..

**- బీఆర్ఎస్ వదులుకుంటుందా..?**

కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో విచిత్రకరమైన రాజకీయాలకు కేంద్రబిందువైంది. మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్, ప్రస్తుత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నడుమ వర్గపోరు రగులుతోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించిన వనమా వెంకటేశ్వరరావు, ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీనే అంటిపెట్టుకున్న జలగం వెంకట్రావ్ ఇద్దరు మరోసారి సీటు కోసం పోటీ పడే అవకాశం ఉంది. వాళ్లిద్దరే కాకుండా వనమా వెంకటేశ్వరరావు తనయుడు వనమా రాఘవేంద్ర, రాష్ట్ర మెడికల్ హెల్త్ ఆఫీసర్ గడల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పోటీ చేసేందుకు సిద్ధమైయ్యారు. వారు టిక్కెట్ ను ఆశీస్తున్నారు. అయితే ఇందులో వనమా వెంకటేశ్వరరావుకు ఆరోగ్యం సహకరించే అవకాశం లేకపోవడంతో జలగం వెంకట్రావ్ కు అవకాశం ఉన్నట్లే కనిపించిన ఇప్పుడు సీపీఐ పార్టీ వల్ల ఆయనకు ప్రమాదం పొంచి ఉంది అని చెప్పోచ్చు. అయితే టీఆర్ఎస్ పార్టీకి ప్రాణం పోసిన కొత్తగూడెం నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ అధినేత సీపీఐ పార్టీకి వదిలేస్తారా..? అనేది ప్రశ్నగా మారింది. ఒక వేళ వదిలితే ఆ జలగం వెంకట్రావ్ పరిస్థితి ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.. చూడాలి మరి ఒక వైపు సీపీఐ పార్టీ కచ్చితంగా పోటీ చేసి తీరుతాం అని చెబుతుంటే, మరో వైపు బీఆర్ఎస్ పార్టీ పోటీ చేయాలని భావిస్తోంది..? రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతాయో..? వేచి చూడాల్సిందే..?

# నిరుద్యోగుల ఆశలు ఆశయాలు నెరవేర్చలేదు



**(సత్తుపల్లి-విజయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఏ ఆశలు ఆశయాలు అనుకోనంగా ఏర్పాటు చేసుకున్నాము అసలు ఆశయాలు నెరవేర్చటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక నోటిఫికేషన్లు వచ్చాయి కానీ ఉద్యోగులు మాత్రం ఎవ్వరికి రాలేదన్నారు, నియోజకవర్గానికి 100 కోట్లు ప్రకటిస్తున్నట్లు మీడియా ముందుకు వచ్చి ప్రకటించడం తప్ప ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు, ఇది గత హుజురాబాద్ ఎన్నికల్లో రుజువైందన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ తరుసు మాట్లాడే మాటల్లో ఒకటి ఈ సందర్భానికి గుర్తు చేస్తున్న పొట్టోడి నెత్తి పొడుగోడు కొడితే పొడుగోడు నెత్తి పోచమ్మ కొట్టినట్లు, తెలంగాణ రాష్ట్ర పరిస్థితి నెలకొంది అన్నారు, ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్ ఎదురుగా ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో తోలిత మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా రైతు బిడ్డ శీనన్న ఇబ్బంది పెట్టాలని చూస్తే, దేవుడు వారిని ఇబ్బందులు పాలు చేస్తాడని, పైనుండి దేవుడు అన్ని గమనిస్తున్నాడని, నేడు రేపు కవితమ్మ అరెస్టు కావడం తప్పదని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అనంతరం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాలను ప్రజలను మోసం చేస్తూ, మీడియా ముందుకు వచ్చి నియోజకవర్గానికి వందల వేల కోట్లు ప్రకటిస్తూ, ఆచరణ మాత్రం శూన్యంగా కనబడుతుంది అన్నారు, అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని, అది ఎవడబ్బ సొత్తు కాదని, మహామహులే రాజకీయాల్లో వాటమిపాలయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, 2018లో ప్రకటించిన నిరుద్యోగ భృతి ఇంతవరకు ఇప్పించలేకపోయారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్లో ఉన్న రాష్ట్రాన్ని ఐదువేల కోట్ల అప్పులు పాలు చేశారని, దళితుల కు దళిత బంధాన్ని చెప్పి నియోజకవర్గానికి ఒక్కరిద్దరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా దుయ్యబట్టారు, ఖమ్మం జిల్లాతో పాటుగా సత్తుపల్లి నియోజకవర్గంలో శీనన్న అభిమానులను ఇబ్బంది పెట్టాలని చూస్తే అధికారంలో రాసితం కాదని గుర్తుపెట్టుకోవాలన్నారు, వడ్డీతో సహా తిరిగి చెల్లించే రోజు దగ్గర్లో ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బోరా రాజశేఖర్, అశ్వ రావు పేట నియోజకవర్గం ఇంచార్జ్ జారే ఆదినారాయణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు, నారపోగు వెంకటేశ్వర్లు, కేసర శ్రీనివాసరెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, సర్పంచి గౌరి గూడెం, మందపాటి చిట్టి నాయన, మల్లి రెడ్డి మురళి రెడ్డి, స్థశీనన్న అభిమానులు ,కార్యకర్తలు తదితరులు ,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# 21న ఏన్కూర్‌లో జనచైతన్య యాత్ర సందర్భంగా భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

## – సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు

**ఏన్కూర్, మార్చి 12(విజయం న్యూస్)**

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి వరంగల్ లో ప్రారంభం కానున్న జనచైతన్య యాత్ర 21న ఖమ్మం జిల్లా ఏన్కూర్ లో సాయంత్రం నాలుగు గంటలకు ప్రవేశిస్తుందని, ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ జరుగుతుందని మండలంలో వేలాదిమంది పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య వీరభద్రం, బొంతు రాంబాబు లు కోరారు. ఆదివారం సిపిఎం మండల విస్తృత స్థాయి సమావేశం బానోతు బాలాజీ అధ్యక్షతన జరిగింది, సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలో 9 సంవత్సరాలు కాలంలో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేసిందని విమర్శించారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రభుత్వ సంస్థలన్నీ కూడా ప్రైవేట్ పరం చేస్తుందని విమర్శించారు, వచ్చే ఎన్నికల్లో బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా సిపిఎం పోరాడుతుందని ప్రజలందరూ సిపిఎం నిర్వహించే జనచైతన్య యాత్రను మద్దతుగా కలిసి రావాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమికి కలిసి వచ్చే శక్తులతో పనిచేయాలని కోరారు. వైరా నియోజకవర్గంగా బలమైన ప్రజా ఉద్యమాలకు సిపిఎం నాయకత్వం వహించినదని గుర్తు చేశారు. పోడు భూములు సాగు చేస్తున్న రైతులందరికీ కూడా హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు అందించాలని కోరారు. జన చైతన్య యాత్ర సందర్భంగా గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం నిర్వహించి వేలాది మందితో బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు సూచించారు ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు మండల నాయకులు ఏర్పుల రాములు, ఇటికల లెనిన్, నాగరాజు, కోటేశ్వరరావు, రవి, జయ, బండ్ల చిన్న జోగయ్య తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్ కోరం

**(ఇల్లెందు-విజయం న్యూస్)**

ఇల్లెందు మండలంలో జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ఆదివారం పర్యటించారు. ఆయన పలు గ్రామాల్లో పర్యటించిన చిన్నారులను ఆశీర్వదించారు. రొంపేడు గ్రామ పంచాయతీకి చెందిన అయితా శ్రీనివాస్ సరిత దంపతుల కుమార్తెలు జ్యోషిక,దనుష్క ల ఓణీల వేడుక కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యాక్రమంలో వారివెంట స్థానిక ఎంపీటీసీ తాటి యశోదా, ఉపబిసర్పంచ్ తాటి రాంబాబు, చల్లసముద్రం సర్పంచ్ తాటి చుక్కమ్మ, నాయకులు తాటి బిక్షం, రావూరి సతీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బైపాస్‌లో ప్రమాదం

### ఆర్టీసీ బస్సు, ట్యాంకర్ ఢీ ప్రయాణికులకు స్వల్పగాయాలు

**(ఖమ్మం-విజయం న్యూస్)**

ఖమ్మం నగరంలో బైపాస్ ఎన్టీఆర్ చౌరస్తాలో పెట్రోల్ టాంకర్, ఆర్టీసీ బస్సు “ఢీ”కొట్టుకోగా, ఆర్టీసీలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు..ఈ సంఘటన ఆదివారం ఉదయం జరిగింది. ఏన్కూర్ నుండి ఖమ్మం బస్టాండ్ వస్తున్న పల్లె వెలుగు బస్సు వైరా నుండి వరంగల్ సైడు వెళ్లే పెట్రోల్ ట్యాంకర్ అదుపుతప్పి సిగ్నల్స్ వద్ద ఢీ కొన్నాయి.. సిగ్నల్స్ పాస్ చేసి ముందుకు వస్తున్నటువంటి ఆయిల్ ట్యాంకర్‌ను ఫ్రీ జోన్ నుంచి వస్తున్నటువంటి ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ఒక్కసారిగా మెయిన్ రోడ్డు మీదకు రావడంతో అదుపుతప్పి రెండు వాహనాలు ఢీకొనే సమయంలో ట్యాంకర్ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి డివైడర్ ఢీకొడంతో పెను ప్రమాదం తప్పింది... అయినప్పటికీ బస్సు లారీ ముందు భాగాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.. లేకపోయినప్పటికీ రెండు వాహనాలకు చెందిన డ్రైవర్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు... పోలీసులు అక్కడ చేరుకొని రూట్ క్లియర్ చేశారు... జరిగిన ఘటనపై పోలీసు లు విచారణ చేపట్టారు..

## సిఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, చెక్కుల పంపిణీ



**(సత్తుపల్లి -విజయం న్యూస్):**

సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 164 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయినా రూ 87,38,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, సత్తుపల్లి మండలానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికానుకగా అందిస్తున్న రూ 32,03,712 విలువగల కళ్యాణలక్ష్మి, షాది ముభరక్ చెక్కులను, చెక్కుతోపాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి సొంత ఖర్చులతో పెళ్లికూతురుకు చీరను బహుకరించి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ ఓ వె.శీనిహస రావు, ఎంపీ డి ఓ , సుభాషిని ,మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు అద్దంకి అనిల్, చాంద్ బాషా, తడికమల్ల ప్రకాశరావు, మందపాటి పద్మజ్యోతి, కంటే నాగలక్ష్మి, పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ డాక్టరేట్ గ్రహీతను అభినందించిన ఎంపీపీ

**తల్లాడ మార్చి 11 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం వాసి ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పొందిన యలగందుల కనకదుర్గ తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు,పేద కుటుంబంలో పుట్టి ఉన్నతమైన విద్యనభ్యసించి డాక్టరేట్ పొందడం నిజంగా గ్రామం గర్వించదగ్గ విషయమని ఆయన ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.



## చిన్నారిని ఆశీర్వదించిన పొంగిలేటి, మట్టా రాగమయి

**తల్లాడ మార్చి 11 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం కొత్త వెంకటగిరి గ్రామంలో రుద్రాక్ష రామకృష్ణ చారి కుమారుడు రుద్రాక్ష పవన్-చందన దంపతుల కుమారుడు రీవాన్ష్ తేజ్‌కి అన్నప్రాసన వేడుక ఆదివారం వారి స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రముఖ వైద్యురాలు మట్టా రాగమయి హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, యాకూబ్ పాషా తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## కరాటే చాంపియన్షిప్ 2023ను ప్రారంభించిన పల్లా కిరణ్

మరో విశిష్ట అతిధులు త్రీటౌన్స్ సిఐ సర్వయ్య, వింఫిల్డ్ హైస్కూల్ డైరెక్టర్లు శ్రీకాంత్, కిషోర్, కరాటే అసోసియేషన్ ఇండియా చీఫ్ హనీ హాసన్ యం. ఇస్మాయిల్, సౌత్ ఇండియా కరాటే చీఫ్ మహమ్మద్ ఫావద్ సయ్యద్ లు పాల్గొని పేదల పక్షపాతి, పీడిత ప్రజల నాయకులు స్వర్గీయ కామ్రేడ్ పల్లా జాన్ రాములు చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిం చాలని కోరారు. కరాటే నేర్చుకోవడం వలన మానసిక ఎదుగుదల, శరీర దృడత్వం పెరిగి బలిష్టంగా కనిపి స్తారని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు నేర్చుకోవడం వల్ల సెల్ఫ్ డిఫెన్స్ అనగా తమను తమ ఆపదలలో రక్షించుకోవడానికి దోహద పడుతుందన్నారు. చిన్ననా టి నుండి పిల్లలు కరాటే అవలంబించడం వలన పిల్లల మనసు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండి మైండ్ షార్ప్‌గా తయారవుతుందన్నారు. హైదరాబాద్, కోర ట్ల, నల్లగొండ, బొంబాయి, మహబూబాబాద్, కోదాడ, కొత్తగూడెం, భద్రాచలం, ఖమ్మం, విజయవాడ, సూర్యాపేట పలు ప్రాంతాల నుండి సుమారుగా 800 మంది పిల్లలు వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాల కరాటే మాస్టర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.



## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఏన్కూర్, మార్చి 12 (విజయం న్యూస్)**

ఏన్కూర్‌లో ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను మండల బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డ కవిత మీద చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ అన్నారు. బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.